# ***PROGRAM SPECIFIC OUTCOMES***

(W.E.F. 2020-21)

- ప్రాచీన తెలుగు కవితా సౌందర్యాన్ని, విశిష్టతను గుర్తిస్తారు. తెలుగు సాహిత్యంలో ఆదికవి నన్నయ కాలం నాటి భాషాసంస్కృతులను ఇతిహాస కాలం నాటి తెలుగు జాతి సంప్రదాయాలను గ్రహిస్తూ, తెలుగువారి సంస్కృతిలో ఒక భాగమైన తెలుగు పద్య కవిత్వం వికాసం చెందిన విధానాన్ని విశ్లేషణాత్మకంగా అవగాహన చేసుకోగలరు.
- తిక్కన మహాభారత రచనా విశిష్టతను గ్రహిస్తూ, అందులోని కావ్యశిల్పం ద్వారా రసానుభూతిని పొందగలరు. ఉపాఖ్యానాలలోని సందేశాన్ని గ్రహిస్తూ, నాటి మత, ధార్మిక పరిస్థితులను, తిక్కన కవితాశిల్పాన్ని, నాటకీయతను అవగాహన చేసుకోగలరు.
- ప్రాచీన కావ్య భాషలోని వ్యాకరణాంశాలను అధ్యయనం చేయడం ద్వారా భాషా సామర్థ్యాన్ని, రచనల మెళకువలను గ్రహించగలరు.
- వర్తమాన తెలుగు జీవనంలో ఒక భాగమైన ఆధునిక తెలుగు కవిత్వం తీరు తెన్నులను సౌందర్యాన్ని విశ్లేషనాత్మకంగా అవగాహన చేసుకోగలరు.
- ఆధునిక సాహితీ ప్రక్రియలను అవగాహన చేసుకోవడం ద్వారా, సమాజం పై సాహిత్య ప్రభావం తెలుసుకోగలరు.
- కథా సాహిత్యం ద్వారా సామాజిక, సాంస్కృతిక రాజకీయ చైతన్యాన్ని పొందగలరు.
- సమకాలీన ఆధునిక సాహిత్య ప్రక్రియైన నవల, నాటకంపై అవగాహన పొందుతారు.
- కవులు తమ సృజనాత్మకత ద్వారా సృష్టించిన సాహిత్యాన్ని చేధించడం ద్వారా విద్యార్థులు సాహిత్యం పట్ల అభిరుచిని, విమర్శనాత్మక విశ్లేషణాశక్తిని పొందగలరు
- కవులు, రచయితలు వారిని సృజనాత్మక భాషను పరిచయం చేయడం ద్వారా విద్యార్థులు తమ కళావసరాలు తీర్చుకోగలరు.
- అనువాద రచనలపై అవగాహన పొందుతారు.
- ముద్రిత , ఎలక్ట్రానిక్ మాధ్యమాలు ఉపయోగించే భాష పై అవగాహన పొందుతారు.